


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

## ఆదిలాబాద్

మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్

గురువారం 29 మే 2025 పేజీలు 05

## రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులను ఎంపిక చేయాలి

### - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



**ఆసిఫాబాద్ ప్రతినిధి,మే 28, సూర్య మేజర్ న్యూస్**

నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన వారిని ఎంపిక చేయాలని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఆదనపు కలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా 50 వేల రూపాయల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేసి జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మంజూరు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాత వర్గాలు, ఇతర వెనుకబడిన తరగతుల వర్గాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ క్రమంలో రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా చేపట్టాలని, తద్వారా అర్హుల కుటుంబాలు

మిగితా..2లో

వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను

## వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, 28మే,సూర్య మేజర్ న్యూస్**

రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా సాగాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.బుధవారం సారంగాపూర్, జామ్ వరి



ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో పి.ఎస్.సి.ఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్, ధాన్యం తూకం, లోడింగ్ ప్రక్రియను స్వయంగా పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మిగిలి ఉన్న వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఉన్న హమాలీలతో పాటు ప్రతి కేంద్రంలో మరో 20 మంది అదనపు కూలీలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని సూచించారు.

( మిగితా...2లో )

## వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,28మే,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని నెన్నెల మండలంలో ఎర్రవాగుపై నిర్మిస్తున్న వంతెన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నెన్నెల



మండలంలో కొనసాగుతున్న వంతెన నిర్మాణ పనులు, ఇందిరమ్మ ఇండ్లు, వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండల తహశిల్దార్ మహేంద్రనాథ్ కలిసి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలం రాబోతుందని, ఈ నేపథ్యంలో మండలంలోని ఎర్రవాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

( మిగితా..2లో )

భూ భారతి పైలెట్ ప్రాజెక్టుగా

## ఎంపికైన భోరజ్ మండలం

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ మే 28,సూర్య మేజర్ న్యూస్**

జిల్లా కలెక్టర్ బుధవారం బోరజ్ మండలాన్ని సందర్శించారుఈ సందర్భంగా తహాశీల్దార్ కార్యాలయంలో భూ భారతిలో దరఖాస్తుల పై ఆరా తీశారు.ఈ సందర్భంగా వచ్చిన మొత్తం దరఖాస్తులు 1067 దరఖాస్తులను పరిశీలించడం జరిగిందనీ, భూ భారతి వచ్చిన 142 దరఖాస్తులు తిరస్కరించబడినవని,ఇందులో 494 దరఖాస్తులు అమోదించబడినవి.249 దరఖస్తులకు నోటిసు జరీ చెయ్యడం 2018.వ సంవత్సరం లో ఏటువంటి రుసుము కట్టకుండా 64 దరఖస్తు ఫామ్ అఫ్ కల్ట్ క్రింద వేసుకోవడం జరిగినదని తెలిపారుఈ దరఖాస్తులను క్షుణ్ణంగా పరిశీలించడం జరిగిందనీ, సంభందిత వారికి నోటిస్ ద్వారా తెలియజేయడం జరిగిందని తెలిపారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, అర్డిఓ వినోద్ కుమార్, తహసీల్దార్లు రాజేశ్వరి, నలంద ప్రియ, తదితరులు పాల్గొన్నారు.



అడవి, వన్యప్రాణుల రక్షణకు

## సమిష్టిగా కృషి చేద్దాం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**ఆసిఫాబాద్ ప్రతినిధి,మే 28, సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో అడవితో పాటు వన్యప్రాణుల రక్షణకు సమిష్టిగా కృషి చేద్దామని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. బుధవారం జిల్లాలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం.డేవిడ్, జిల్లా అటవీ అధికారి నీరజ్ కుమార్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లా, ఆసిఫాబాద్ డివిజన్ ఎ. ఎస్. పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావులతో కలిసి అటవీ రక్షణ కమిటీ సమావేశానికి హాజరై పోలీస్, రెవెన్యూ, పంచాయతీ రాజ్, సింగరేణి, విద్యుత్, అటవీ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అడవిని, అడవిలోని వన్యప్రాణులను రక్షించడం మన అందరి బాధ్యత అని అన్నారు.




చెరువుల కారణంగా నష్టం జరుగకుండా

## ముందస్తు చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


2 లో



## బక్రీద్ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2 లో



నకిలీ విత్తనాలు, నకిలీ లూజ్ విత్తనాల

## నియంత్రణపై ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

3 లో



# రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులను ఎంపిక చేయాలి

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**మొదటి పేజీ తరువాయి...**

తద్వారా అర్హుల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనిట్లు కలిపి 4 లక్షల 93 వేల 234 మంది లబ్ధిదారులకు 6 వేల 250 కోట్ల రూపాయల సహాయాన్ని అందించడం జరుగుతుందని తెలిపారు. జూన్ 2వ తేదీ సాయంత్రం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అన్ని నియోజకవర్గ కేంద్రాలలో 50 వేల రూపాయల వరకు గల యూనిట్ల లబ్ధిదారులకు ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల ద్వారా మంజూరు పత్రాలు అందించాలని తెలిపారు.

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్



హాల్ నుండి జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో 50 వేల రూపాయలలోపు గల యూనిట్ల కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారి జాబితాను జిల్లా ఇన్చార్జి మంత్రి సంతకాలు తీసుకుని జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు సాయంత్రం 4 గంటలకు నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులతో కలిసి పండుగ వాతావరణం లో యూనిట్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి సజీవన్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, జిల్లా అల్ప సంఖ్యాక వర్గాల సంక్షేమ శాఖ అధికారి నదీమ్, మదనపు గ్రామీణ అభివృద్ధి అధికారి రామకృష్ణ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చెరువుల కారణంగా నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల,28మే,సూర్య మేజర్ న్యూస్ :**

వర్షాకాలం సమీపిస్తున్నందున భారీ వర్షాలు పడే అవకాశం ఉండటంతో జిల్లాలోని చెరువులు పూర్తి స్థాయిలో నిండి పంటలకు, ప్రజలకు ఎలాంటి నష్టం జరుగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని నస్పూర్ గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో నీటి పారుదల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వర్షాకాలంలో జిల్లాలో కురిసే భారీ వర్షాల కారణంగా జిల్లాలోని చెరువులు నిండి గండి పడే ప్రమాదం ఉన్నందున అధికారులు ఎప్పటికప్పుడు నీటి మట్టాన్ని పర్యవేక్షిస్తూ ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. చెరువుల కారణంగా పంట నష్టం, రహదారులు తెగిపోవడం వంటి ప్రమాదాలు జరుగకుండా అప్రమత్తత చర్యలు తీసుకోవాలని, చెరువులు 90 శాతం నిండిన యెడల సంబంధిత అధికారిక గ్రూప్లో సమాచారం అందించి అవసరమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. నీటి పారుదల శాఖ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. జిల్లాలోని నీల్వాయి ప్రాజెక్టు, కరకట్ట నిర్మాణ పనుల పురోగతి వివరాలు తెలుసుకొని అధికారులకు పలు సూచనలు చేశారు. జిల్లాలోని నీటి ప్రాజెక్టులలో నీటి మట్టాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఎల్లంపల్లి ప్రాజెక్టులో సరిపడా నీటి మట్టం ఉందని, త్రాగునీటికి జిల్లాలో ఎలాంటి కొరత లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల ఎస్.ఈ. విష్ణుప్రసాద్, మంచిర్యాల, చెన్నూర్ డివిజన్ల డి.ఈ.ఈ.లు, ఎ.ఈ.ఈ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అడవి, వన్యప్రాణుల రక్షణకు సమిష్టిగా కృషి చేద్దాం

### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా భూభాగంలో 56 శాతం అడవి ఉందని, అటవీ ప్రాంతంలో భూమి ఆక్రమణ జరగకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. అటవీ ప్రాంతంలో వేటగాళ్లు విద్యుత్ తీగలను అమర్చి వన్యప్రాణులను హతమారుస్తున్నారని, ఈ చర్య వల్ల అమాయకులైన వ్యవసాయ రైతులు, కూలీలు విద్యుత్ తీగలకు తగిలి ప్రాణాలు కోల్పోతున్నారని, అడవి గుండా వెళ్తున్న విద్యుత్ తీగలను రోడ్డు పక్కనుండి వెళ్లే లాగా విద్యుత్ శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరా సౌర గిరి జల శక్తి పథకం ద్వారా గిరిజనులు సాగు చేస్తున్న పోడు భూములలో, సాగు భూములలో బోరు బావులు వేసి సౌర విద్యుత్ సౌకర్యం కల్పించడానికి చర్యలు తీసుకోవాలని తెలిపారు. మారుమూల గ్రామాలను మండల కేంద్రాలకు అనుసంధానించేందుకు రహదారులు, కల్వర్టుల నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని, మారుమూల ప్రాంతాలకు త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ద్వారా గ్రామాల అభివృద్ధి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అటవీ, రెవెన్యూ సరిహద్దు వివాదాలకు త్వరలోనే పరిష్కారం చూపేందుకు ఇరు శాఖల అధికారుల సంయుక్త సర్వే నిర్వహించి హద్దులు గుర్తించేందుకు అన్ని చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అటవీ భూమి ఆక్రమణకు గురి కాకుండా అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారి శేషరావు, సింగరేణి సంస్థ గోలేటి జనరల్ మేనేజర్ విజయ్ భాస్కర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఈ ఈ ప్రభాకర్, ఎఫ్ ఆర్ ఓ లు, రెవెన్యూ అధికారులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగ నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



**నిర్మల్,28మే,సూర్య మేజర్ న్యూస్ :**

బక్రీద్ పండుగను శాంతియుతంగా, సమగ్రంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన బక్రీద్ పీస్ కమిటీ సమీక్షా సమావేశంలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయే జూన్ నెలలో జరగనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలోని ఈద్గా ప్రదేశాల్లో పిచ్చి మొక్కలను తొలగించి, పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. ప్రార్థనలకు వచ్చే ముస్లిం సోదరులకు టెంటులు, షామియానాలు, త్రాగునీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. విద్యుత్ శాఖ అధికారులు ఈద్గా ప్రదేశాల్లో విద్యుత్ సరఫరా పరిస్థితిని పర్యవేక్షించి, అవసరమైన చోట మరమ్మతులు చేపట్టి సరఫరా పునరుద్ధరించాలన్నారు. బక్రీద్ పండుగ సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వార్తలు, పుకార్లు వ్యాపించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ చ్చరించారు. అన్ని మతపరమైన వేడుకలను అన్నదమ్ములమయిన భావంతో శాంతియుతంగా జరుపుకోవాలని కలెక్టర్ ప్రజలకు సూచించారు.

జిల్లా ఎస్పీ జానకి షర్మిల మాట్లాడుతూ, బక్రీద్ పండుగ సందర్భంగా పోలీసు శాఖ తరపున జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపడతామని తెలిపారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాలలో పోలీస్ బలగాలు అప్రమత్తంగా ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, పీస్ కమిటీ సభ్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వంతెన పనులను త్వరగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మొదటి పేజీ తరువాయి...**

మండలంలోని జంగల్ పేటలోని కొత్తగూడెం గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. నిరుపేదల కొరకు ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు మాత్రమే పథకం ఫలాలు అందే విధంగా జాబితా రూపకల్పనలో పారదర్శకంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ ప్రాంతంలో అటవీ శాఖ అభ్యంతరం చెబుతున్న భూములను పరిశీలించి వాటికి సంబంధించిన సమస్యలను త్వరగా



పరిష్కరించాలని తెలిపారు. అనంతరం జోగాపూర్, ఆవుడం గ్రామాలలో ఏర్పాటు చేసిన వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి కొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో రైతుల కోసం త్రాగునీరు,నీడ,ఓ.ఆర్.ఎస్.ప్యాకెట్లు అందుబాటులో ఉంచడంతో పాటు అవసరమైన గోనెసంచులు, టార్పాలిన్లను సమకూర్చడం జరిగిందని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కేటాయించిన ప్రకారం రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. కొనుగోలు కేంద్రాల నిర్వహకులు వారికి కేటాయించిన లక్ష్యాలను త్వరగా పూర్తి చేసే విధంగా సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి దేవేందర్రెడ్డి,ఎస్.ఐ.,మండల పంచాయతీ అధికారి,ఎ.పి.ఓ., ఎ.పి.ఎం., ఆర్.ఐ.,కార్యదర్శులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**మొదటి పేజీ తరువాయి...**

రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూస్తామన్నారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. వరి ధాన్యం కొనుగోలు పై ఎటువంటి అపోహలకు లోనుకావద్దని, రైతులందరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామన్నారు. అనంతరం జామ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్, ధాన్యపు తేమ శాతం, తూకం ప్రక్రియలను పరిశీలించారు. మిల్లర్లు ధాన్యంలో కోత విధిస్తున్నారని రైతుల నుంచి ఫిర్యాదు రావడంతో, కలెక్టర్ మిల్లర్తో మాట్లాడి అటువంటి చర్యలు తగవని స్పష్టంచేశారు. ధాన్యంలో ఎటువంటి కోతలూ లేకుండా, తూకం వేసి, తక్షణమే మిల్లులకు తరలించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ తనిఖీల్లో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, జిల్లా పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, జిల్లా మేనేజర్ సుధాకర్, తహసిల్దార్ శ్రీదేవి, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కొనుగోలు కేంద్రాల్లో

## వరి ధాన్యం వేగవంతం చేయండి

### - ఆలకించండి రైతుల గోస

**లోకేశ్వరం మే 28, సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని అర్లీ గొడిసెర గ్రామంలో రైతులకు తీరని నష్టం జరుగుతుందని వాపోతున్నారు. రైతులు వరి ధాన్యపు సెంటర్లలోని వరి ధాన్యంకొనుగోలు వేగవంతం చేయాలని వరి ధాన్యం సెంటర్లలోని వడ్లు మొలకలు ఎత్తుతున్నాయని రైతులు నష్టపోకుండా అధికారులు నాయకులు వరి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని కోరారు.







## నకిలీ విత్తనాలు, నకిలీ లూజ్ విత్తనాల నియంత్రణపై

# ప్రత్యేక దృష్టి సారించాలి

### - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, ( ఉట్నూర్ ),సూర్య మేజర్ న్యూస్ :**

గత నెలలో జరిగిన నేరాలపై కేసుల వివరాలు వాటి పురోగతిని తెలుసుకునేందుకు జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ లోని సమావేశ మందిరంలో జిల్లా బుధవారం ఎస్పీ అఖిల్ మహాజన్ అధ్యక్షతన ఉట్నూర్ సబ్ డివిజనల్ అధికారులతో నెలవారి సమీక్ష సమావేశా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్క సిబ్బంది అప్రమత్తమై పోలీస్ స్టేషన్లో ఉండాలని సూచించారు. రైతులు మోసపోకుండా నకిలీ విత్తనాలను చలామణిలో లేకుండా కఠినమైన చర్యలను తీసుకోవాలని తెలిపారు. రైతులు నాణ్యమైన విత్తనాలను గుర్తింపు పొందిన దుకాణ యజమానుల వద్ద పొందాలని ప్యాకెట్లపై సరైన లేబుల్, విత్తనం యొక్క తయారీ తేదీ, ఎక్స్పైరీ తేదీ పూర్తి వివరాలను కలిగి ఉండి దుకాణ యజమాని వద్ద బిల్లు తీసుకోవాలని సూచించారు. రానున్న బక్రీద్ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా అక్రమ పశువుల రవాణా జరగకుండా చూడాలని ఏర్పాటు చేసిన చెక్ పోస్టను ఆకస్మికంగా తనిఖీ చేస్తూ ఉండాలని తెలిపారు. డయల్ 100, బ్లూ కోర్ట్ సిబ్బంది గ్రామ గ్రామాన సందర్శిస్తూ పోలీసు మీకోసం కార్యక్రమాలను నిర్వహిస్తూ విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క ఆవశ్యకత పై వివరణ ఇవ్వాలి ఎలాంటి సమాచారమైనా డయల్ 100 లేదా విపిఓ కు సంప్రదించాలని తెలిపారు. ప్రతి గ్రామంలో విలేజ్ పోలీస్ ఆఫీసర్ యొక్క నంబరు, సంబంధిత ఎస్సై సీఐ నెంబర్లను గోడలపై చిత్రీకరిస్తున్నట్లు తెలిపారు. డాబాలలో ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా, ప్రతి ధాబాలు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చూడాలని, లోక్ అదాలత్ ను ప్రజలు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా మండలాల పరిధిలో గంజాయి సాగు వాడకం వర్తకం లాంటివి జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. మండలాల పరిధిలో అసాంఘిక కార్యకలాపాలు గ్యాంబ్లింగ్ గుడుంబా లాంటివి జరగకుండా గస్తీ నిర్వహించాలని సూచించారు. అమాయక ప్రజలను మోసం చేసి రిజిస్ట్రేషన్లు చేసుకునే వారిపై, అధిక వడ్డీలు వసూలు చేసి ప్రజల రక్తాన్ని పిండే వడ్డీ వ్యాపారస్తులపై, డాక్యుమెంట్లను ఫోర్జరీ చేసి మోసం చేసి స్థలాలను కబ్జా చేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్లో ఉన్న కేసుల దర్యాప్తులను పూర్తి చేసి కోర్టు నందు చార్జి సీటు దాఖలు చేయాలని సూచించారు. వర్టికల్స్ ల పనితీరు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ నవీకరిస్తూ ఉండాలని సూచించారు. కోర్టు డ్యూటీ అధికారి తో వారాంతంలో సమీక్ష సమావేశం నిర్వహించి కోర్టులో జరిగే ప్రతి అంశాన్ని తెలుసుకొని బాధితులకు న్యాయం చేసే విధంగా కృషి చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న నాన్బెలబుల్ వారింట్లోను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి బి సురేందర్ రావు, ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్, డీఎస్పీలు పోతారం శ్రీనివాస్, సిహెచ్ నాగేందర్, సిఐలు రహీం పాషా, జి మొగిలి,బి రాజు, పండే రావు, గుణవంత్ రావు, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు డి వెంకటి, టి మురళి, ఎన్ చంద్రశేఖర్, ఓటును సబ్ డివిజన్ ఎస్ఐలు, ఐటి కోర్, డి సి ఆర్ బి, కమ్యూనికేషన్, పిసిఆర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### .... జాడి గంగాధర్

**జన్నారం, మే 28, సూర్య మేజర్ న్యూస్ :**

రైతులు ఆరుగాలం కష్టించి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు



సెంటర్లలో సరిగా కొనుగోలు చేయడం లేదని, అదేవిధంగా తడిసిన ధాన్యాన్ని ఇలాంటి జాప్యం చేయకుండా తరలించాలని, లేనియెడల తమ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపట్టవలసి వస్తుందని బీఆర్ఎస్ జిల్లా కార్యదర్శి జాడి గంగాధర్ అన్నారు. బుధవారం జన్నారంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జాడి గంగాధర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేస్తుందని, దేశానికి రైతే రాజు అనే విషయాన్ని మరచిపోతున్నారని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులను అన్ని రకాల ఆదుకొని అభివృద్ధికి తోడ్పడ్డారని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రైతులను నట్టేట ముంచడానికి కంకణం కట్టుకున్నారని ఆరోపించారు. వానాకాలంలో రైతులు ఎరువుల రూపంలో జనములు, జిలుగులు, పెసర్లు వేసుకుంటారని, వాటికి ప్రస్తుత ప్రభుత్వం గత ప్రభుత్వానికి కన్నా ఎక్కువ ధరలు పెంచి రైతులు నడ్డి విరుస్తుందని విమర్శించారు. పెంచిన ధరలను వెంటనే తగ్గించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు

# వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

### -జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ మే 28,సూర్య మేజర్ న్యూస్**

వన మహోత్సవం 2025 సీజన్లో ప్లానింగ్ ఇందిర సౌర గిరి జల వికాసం పిఎం జన్ మన్ ల పై బుదవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ రాజర్షి షా అదనపు కలెక్టర్ శ్యామలాదేవి, డి ఎఫ్ ఓ ప్రశాంత్ బాజీరావ్ పాటిల్తో కలసి సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని 2025 జూన్ మొదటి వారంలో ప్రచార రీతిలో సామూహిక చెట్ల పెంపకం చేపట్టాలని, కార్యక్రమం, ముఖ్యంగా పాఠశాలలు , కళాశాలలు, ఇతర సంస్థలు, ప్రజా ప్రతినిధులుల మరియు పౌర సమాజ సంస్థలు మొదలైన వారి భాగస్వామ్యంతో అందరూ ఇందులో పాల్గొనాలని ఆన్నారు.జిల్లాలోని అన్ని మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించి, ఆ ప్రదేశాలు టీజీఎఫ్ఎమ్ఐఎస్ వెబ్సైట్ లో జియో-కోఆర్డినేట్ లతో నమోదు చేయాలని ఆన్నారు.మంచి మనుగడను నిర్ధారించడానికి నర్సరీలలో సరైన విభజన తర్వాత, మంచి నాణ్యత గల మొలకలను నాటడానికి సిద్ధంగా ఉంచాలని , ఫలాలు కాసే జాతుల పెంపకంపై దృష్టి పెట్టాలన్నారు.జిల్లాల్లోని అన్ని అనువైన ఖాళీ స్థలాలలో మొక్కలు నాటడానికి అన్ని ఏర్పాట్లు చేయాలని, అవసరమైన చోట



నీరు పట్టడం, కాపలా పెట్టడానికి సరైన ఏర్పాట్లు చేయలని, వ్యవసాయ అడవుల పెంపకాన్ని ,.గట్ల దగ్గర మొక్కల పెంపకాన్ని ప్రోత్సహించాలని, వ్యవసాయ అటవీ , నేల ఆరోగ్యం యొక్క ప్రయోజనాల గురించి వ్యవసాయ విస్తరణ అధికారుల నుండి గ్రామస్తులకు ప్రచారం. ఏడాది పొడవునా బండ్ ప్లాంటేషన్ ప్రోత్సహించాలని తెలిపారు. ముందుగా నాటిన తోటల నిర్వహణ వన మహోత్సవాన్ని ప్రోత్సహించడానికి మంచి తోటల పెంపకంతో ఫోటోను తీసుకోవాలని, జాతీయ వెదురు మిషన్ ను వెదురు పై వెదురు తోటల పెంపకాన్ని ప్రోత్సహించాలని అన్నారు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జిల్లా స్థాయిలో ప్రభావవంతమైన సమీక్ష, నిరంతర పర్యవేక్షణ చాలా అవసరం అని తదనుగుణంగా, అవసరమైన చర్యలు తీసుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు.వన మహోత్సవ వేడుకల కాలంలో పూర్తయిన , పూర్తిగా సిద్ధంగా ఉన్న హరిత ఆస్తులను గుర్తించి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉంచాలన్నారు అనంతరం ఇందిరా సౌర గిరి జల వికాసం, పిఎం జన్ మన్ ల పై సమీక్షించారు.ఈ సమావేశం లో అర్ డి ఓ వినోద్ కుమార్, ఆయా శాఖలకు సంబంధించి జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కొర్రమీను సాగుకు దరఖాస్తుల స్వీకరణ

### - జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్

**మంచిర్యాల,28మే,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలోని మత్స్య పరిశ్రమలో పని చేస్తున్న అర్హులైన వారి నుండి కొర్రమీను సాగు చేసేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా మత్స్యశాఖ అధికారి అవినాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ఔత్సాహికులు / మత్స్యకారులు, మత్స్యరైతులు/ హెూల్ సేల్ / రిటైల్ చేపల విక్రయదారులు / చేప పిల్లలు ఉత్పత్తి చేయువారిలో ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 30వ తేదీ లోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. జిల్లాను ముర్రెల్ క్లస్టర్గా ఏర్పాటు చేసేందుకు గుర్తించడం జరిగిందని, ఇప్పటికే జిల్లాలో కొర్రమీను సాగు చేస్తున్న / చేయుటకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా సాధారణ 40 శాతం, ఎస్.సి. / ఎస్.టి. / మహిళ క్యాటగిరి 60 శాతం రాయితీపై 3 హచరి యూనిట్లు, 10 హెక్టార్లు చేపల పెంపకం చెరువులు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇతర సమాచారం కొరకు జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని ఎఫ్-8లోని జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో సంప్రదించాలని తెలిపారు.

## మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా కాంపెల్లి రాజం

**బెల్లంపల్లి, మే 28, సూర్య మేజర్ న్యూస్:**

మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బెల్లంపల్లి పట్టణంలోని రడగంభాల బస్తికి చెందిన కాంపెల్లి రాజం ను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రేగుంట సునీల్ మాదిగ ఉత్తర్వులు జారీ చేశారు. దండోరా కమిటీల పునర్నిర్మానంలో భాగంగా రాజం ను నియమించినట్లు ఆయన తెలిపారు . మాదిగ హక్కుల దండోరా ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా నూతన కమిటీ ఏర్పాటు చేస్తామని రాజం ప్రకటించారు. తన నియామకానికి కృషి చేసిన రాష్ట్రఅధ్యక్షునికి రాజం కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాలలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి

**దస్తూరాబాద్, మే 28 సూర్య మేజర్ న్యూస్**

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని దస్తూరాబాద్ మండల ప్రత్యేక అధికారి నాగవర్ధన్, తహశీల్దార్ విశ్వంబర్ అన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో సీజనల్ వ్యాధులు,ఇందిరమ్మ ఇళ్లు,రాజీవ్ యువ వికాసం,ధాన్యం కొనుగోళ్లపై సమావేశం నిర్వహించారు.ఎంపీడీవో రమేశ్,ఎంపీవో రమేశ్ రెడ్డి,డా. నాగరాజు,ఆరోగ్య విస్తరణ అధికారి కన్నయ్య,ఏపీఎం గంగాధర్,ఏపీవో రవిప్రసాద్, పంచాయతీ కార్యదర్శులు,ఈ జి ఎస్ సిబ్బంది, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



## ప్రతి ఆదివాసీ కుటుంబానికి పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందాలి

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ మే 28,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ఆదివాసీ సముదాయాల సమగ్రాభివృద్ధి లక్ష్యంగా జిల్లా కలెక్టర్ బుధవారం పిఎం జన్మన్ (ప్రధాన్ మంత్రి జనజాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్), ధర్తి అభా పథకాలపై అన్ని శాఖల




అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కలెక్టర్ జూన్ 15 నుండి 30 వరకు జిల్లాలో అన్ని ఆదివాసీ కుటుంబాలు ఈ పథకాల ద్వారా కవర్ కావాలి అనే లక్ష్యంతో సత్రేషన్ డ్రైవ్ ప్రారంభించాల్సిన అవసరాన్ని వివరించారు.సమాచారం, విద్యా, కమ్యూనికేషన్ ప్రచారాన్ని బలోపేతం చేయాలని ఆదేశించారు. గోడచిత్రలేఖనం, పోస్టర్లు, పాటలు, డ్రామాలు, స్కూల్ కార్యక్రమాలు, గ్రామ సభల ద్వారా ప్రజల్లోకి పథకాలపై అవగాహన తీసుకెళ్లాలని సూచించారుపీవీటీజీ (ప్రత్యేకంగా బాధిత ఆదివాసీ గిరిజన గోత్రాలు) అభివృద్ధికి ఆరోగ్యం, విద్య, నైపుణ్య అభివృద్ధి, నివాస సదుపాయం, రవాణా మరియు తాగునీటి వంటి మౌలిక వసతులపై దృష్టి మేనిఫెస్టేషన్ ధర్తి అభా పథకం ద్వారా ఆదివాసీలకు భూమి హక్కులు, పట్టాల ప్రక్రియ, భూమి రికార్డు నవీకరణ వంటి అంశాల్లో మద్దతు కల్పించి, వారి భద్రత మరియు అభివృద్ధికి మార్గం సుగమం చేస్తుంది. శాఖల బాధ్యతలు & సమన్వయం ప్రతి శాఖ జూన్ 10వ తేదీ లోపు తమ పరిధిలో అర్హులైన ఆదివాసీ కుటుంబాలను గుర్తించి అవసరమైన సేవలు ఇవ్వడానికి సమగ్ర కార్యాచరణ సిద్ధం చేయాలని కలెక్టర్ గారు ఆదేశించారు.కలెక్టర్ పిలుపు మేరకు ప్రతి ఆదివాసీ కుటుంబానికి పథకాల ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందాలి. ఈ ప్రచారాన్ని మిషన్ మోడ్లో నిర్వహించాలి అని కలెక్టర్ అన్నారు.

## తిర్యాణి మండల తహసిల్దార్ గా ఆర్ శ్రీనివాస్

**తిర్యాణి28 మే సూర్య మేజర్ న్యూస్**

తిర్యాణి మండల తహసిల్దార్ గా ఆర్ శ్రీనివాస్ బుధవారం రోజున బాధ్యతలు స్వీకరించారు. గతంలో ఇక్కడ తహసిల్దార్ గా విధులు నిర్వహిస్తున్న సూర ప్రకాష్ బదిలీపై రెబ్బన మండలంనికి వెళ్లగా. ఆయన స్థానంలో సిర్పూర్ టి మండలంలో తహసిల్దార్ గా విధులు నిర్వహించిన శ్రీనివాస్ బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన మండలంలోని గంభరాపేట గ్రామంలో వడ్ల కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యలు పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలు సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని కోరారు.

## రాజీవ్ యువ వికాసం ద్వారా నిరుద్యోగ యువతకు ఉపాధి

**- రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించడం జరుగుతుందని, అర్హులైన లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, షెడ్యూల్ కులాల సంక్షేమశాఖ కార్యదర్శి శ్రీధర్, ఇతర ఉన్నత అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు అదనపు రలెక్టర్లతో రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా 50 వేల రూపాయల నుండి లక్ష రూపాయల యూనిట్ కొరకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసి జూన్ 2వ తేదీ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలలో మొదటి విడత మంజూరు పత్రాల పంపిణీకి చర్యలు తీసుకోవాలని తెలిపారు. షెడ్యూల్ కులాలు, షెడ్యూల్ తెగలు, వెనుకబడిన తరగతులు, అల్పసంఖ్యాక వర్గాలు, ఇతర వెనుకబడిన తరగతుల వర్గాలలోని నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు.. చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఇందులో భాగంగా రాజీవ్ యువ వికాసం పథకంలో అర్హులైన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని, అర్హులకు అవకాశం కల్పించడం ద్వారా వారి కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు




అవకాశం ఉంటుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని యూనిట్లు కలిపి 4 లక్షల 93 వేల 234 మంది లబ్ధిదారులకు 6 వేల 250 కోట్ల రూపాయల సహాయాన్ని అందించడం జరుగుతుందని, జూన్ 2వ తేదీన దాదాపు 85 వేల మంది లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జూన్ 2వ తేదీ సాయంత్రం రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజున అన్ని నియోజకవర్గ కేంద్రాలలో 50 వేల రూపాయల నుండి 1 లక్ష రూపాయల వరకు గల యూనిట్ల లబ్ధిదారులకు ఆయా నియోజకవర్గాల శాసనసభ్యుల ద్వారా మంజూరు పత్రాలు అందించాలని తెలిపారు. రాష్ట్రంలోని అర్హత గల నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాజీవ్ యువ వికాసం పథకాన్ని చేపట్టిందని, ఈ క్రమంలో అర్హులకు యూనిట్లు కేటాయించి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా ప్రోత్సహించి రాష్ట్ర జి.డి.పి.ని పెంపొందించాలని తెలిపారు. యూనిట్లు పొందిన లబ్ధిదారులకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని, పథకం అమలులో ఎలాంటి అంతరాయం లేకుండా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు.

అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రాజీవ్ యువ వికాసం పథకంలో దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన వారి జాబితాను జిల్లా ఇన్చార్జ్ మంత్రి అందించాలని, జూన్ 2వ తేదీన రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం రోజు సాయంత్రం 4 గంటలకు నియోజకవర్గ కేంద్రంలో శాసనసభ్యులతో యూనిట్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సజావత్ మోతిబాల్, షెడ్యూల్డ్ కులాల సహజ సంస్థ అధికారి దాతరాజుల దుర్గాప్రసాద్,జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కిషన్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జనార్ధన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ. పురుషోత్తం సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చేతికొచ్చిన పంట వర్షార్పణం

**బేల, మే 28, సూర్య మేజర్ న్యూస్ :**

బేల మండలంలోని సిర్సన్న గ్రామనికి చెందిన గెడం అర్పణ తన



రెండేకరాల పొలంలో నువ్వు పంటను సాగుచేశారు. ఇరువై వేల రూపాయలు పెట్టుబడి పెట్టి పంటను కాపాడుకుంటు వచ్చారు.నువ్వు పంట ఆకుపచ్చగా కళకళలాడి మంచి ఆదాయం వస్తుందని, కొంతవరకు ఆర్థిక ఇబ్బందులు తొలుగుతాయని ఆశించారు. తిరా పంట కోసే సమయంలో అకాల వర్షాలు , ఈదురుగాలులతో నువ్వు పంట పూర్తిగా నేల పాలైందని,చేతికి వచ్చిన పంట చేజారిపోవడంతో ఆందోళన వ్యక్తం చేశారు. ఇరవై వేల రూపాయలు పెట్టుబడి పెడితే కనీసం ఇరవై రూపాయలు చేతికందేలా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఎలాగైనా ప్రభుత్వం నష్ట పోయిన పంటకు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని కోరారు.

## సేంద్రియ ఎరువుల్ని వాడండి



**కెరమెరి,సూర్య మేజర్ న్యూస్:** మండలంలో కొలాంకొరారి గ్రామములో బుధవారం కుమురం భీం సేంద్రీయ ఉత్పాదక వ్యవసాయ సంఘం ఆధ్వర్యంలో సేంద్రియ ఎరువులపై అవగాహన సదస్సు నిర్వహించారు.సేంద్రీయ పద్ధతిలో తినే ఆహారపంటలు జొన్నలు మక్కలు పెసలు మినుములు కూరగాయలు ఎటువంటి పురుగు మందులు పిచికారి చేయకుండా ఆవుపేడ,గోమూత్రంతొ జీవామృతం పంచ గవ్వ లాంటి ఎరువులు వాడాలి ఆరోగ్యానికి మంచిది అని అవగాహన కల్పించారు.కార్యక్రమములో సంఘం అధ్యక్షులు బాలాజీ,సెక్రటరీ రామచందర్,మహదు,గ్రామ రైతులు తది తరులు పాల్గొన్నారు.

## జన్నారంలో టిడిపి జెండా ఆవిష్కరణ

**జన్నారం, మే 28, సూర్య మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్లోని కడపలో జరుగుతున్న తెలుగుదేశం మహానాడు సందర్భంగా బుధవారం జన్నారం మండల కేంద్రంలో తెలుగుదేశం నాయకులు బస్టాండ్ సమీపంలో టిడిపి జెండాను ఎగరవేశారు. 1982లో ఎన్టీఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రజల్లో చెరగని ముద్ర వేసిందని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యులు పులి శెట్టి శ్రీనివాస్, మండల టిడిపి అధ్యక్షులు ఉప్పు విజయ్ లు అన్నారు. రానున్న రోజుల్లో తెలంగాణలో టిడిపి ఎంతో బలపడుతుందని, ఎన్టీఆర్ స్థాపించిన టిడిపి వైపు ప్రజలు ఆకర్షితులు కానున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ముత్యంపల్లి నవీన్, పట్టణ ప్రధాన కార్యదర్శి హరీష్, మండల ప్రధాన కార్యదర్శి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో పంచాయతీ కార్యదర్శులదే కీలకపాత్ర

**- జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే**



**ఆసిఫాబాద్ ప్రతనిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలోని గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో పంచాయతీ కార్యదర్శులదే కీలకపాత్ర అని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశం మందిరంలో స్వచ్ఛ భారత్ మిషన్ అగా ఖాన్ పౌండేషన్ వారి ఆధ్వర్యంలో ఆసిఫాబాద్, తిర్యాణి మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, సెర్ప్ ఎ.పి.ఎం., ఉపాధి హామీ పథకం ఎ.పి.ఎం, పంచాయతీ కార్యదర్శులకు నిర్వహించిన ఒక్కరోజు అవగాహన కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దడంలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర చాలా కీలకమని అన్నారు. ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేపట్టడం, తడి చెత్త, పొడి చెత్తలు సేకరించడం, మురికి నీరు నిలువ లేకుండా చర్యలు, రహదారుల శుభ్రత, ప్రతి ఇంటింటికి ఇంకుడు గుంతల నిర్మాణం, మురుగు కాలువల శుభ్రత, స్వచ్ఛమైన త్రాగునీటి సరఫరా, బహిరంగ మలమూత్ర విసర్జన లేకుండా ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణంతో వినియోగించే విధంగా ప్రజలకు అవగాహన కల్పించడం వంటి చర్యలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా చేయవచ్చని, ఆదిశగా ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలని తెలిపారు. ఇందు కొరకు స్వచ్ఛభారత్ మిషన్ అగా ఖాన్ ఫౌండేషన్ సహకారంతో ముందుకు వెళ్లాలని, మంచినీరు వృధా కానివ్వకుండా ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు, సామాజిక గుంతల నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, ఎస్. ఐ. ఆర్. డి. రాష్ట్ర సమన్వయకర్త సుభాష్, యూనిసెఫ్ ప్రతినిధి మహాలక్ష్మి, రాష్ట్ర శిక్షకులు రమేష్, అగా ఖాన్ ఫౌండేషన్ ప్రతినిధులు నజీర్, సెల్వరాజ్, కిరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాల

**ఖానాపూర్ సూర్య మేజర్ న్యూస్ :**

ఖానాపూర్ నియోజకవర్గానికి రూ. 200 కోట్ల నిధులతో ఆధునిక సదుపాయాలుతో కూడిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన విషయం తెలిసిందే, ఈ ప్రాజెక్టు సాధించడంలో స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బోజ్జు కృషి ప్రధానంగా ఉందని ఖానాపూర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. అయితే బుధవారం రోజున కాంగ్రెస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ ఖానాపూర్ విద్యారంగ అభివృద్ధిలో ఇది ఒక కీలక మైలురాయి అని, పిల్లలు ఇక మెట్రో స్థాయి వసతులతో కూడిన పాఠశాలలో చదివే అవకాశాన్ని పొందనున్నారు అని అన్నారు. ఈ ప్రాజెక్టు మా నియోజకవర్గానికి రావడం గర్వంగా ఉంది అని అన్నారు. . ఈ ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరులో కీలక పాత్ర పోషించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి , రాష్ట్ర మంత్రి సీతక్క కు, ఖానాపూర్ ఎమ్మెల్యే కి నియోజకవర్గ ప్రజలతరుపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము అని నాయకులు అన్నారు. ఇందులో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మజీద్, దోనికేని దయానంద్, నిమ్మల రమేష్, రాజుర సత్యం, అంకం రాజేందర్, షబ్బీర్ పాషా, జన్నారపు శంకర్, ఖానాపూర్ పట్టణ , మండల నాయకులు పాల్గొన్నారు.



## పని ఒత్తిడి, అప్పుల బాధలు భరించలేక కార్యదర్శి గుండెపోటుతో మృతి

**జన్నారం, మే 28, సూర్య మేజర్ న్యూస్ :**

పని ఒత్తిడితో పాటు అప్పుల బాధలు భరించలేక జన్నారం మండలం ఇంధన్ పల్లి పంచాయతీ కార్యదర్శి ఎర్రోజుల చంద్రమౌళి (58) అనే వ్యక్తి బుధవారం ఇంట్లో కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఉండగానే అకస్మాత్తుగా గుండెపోటు వచ్చి మృతి చెందారు. గత రెండు సంవత్సరాలుగా ఇంధన్ పల్లి పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న చంద్రమౌళి గ్రామ ప్రజలతోపాటు అధికారులతో కలిసిమెలిసి ఆప్యాయంగా ఉండేవాడని గ్రామస్తులు తెలిపారు. గత వారం రోజుల క్రితం సరస్వతీ పుష్కరాల సందర్భంగా వారం రోజులు కాళేశ్వరంలో విధులు నిర్వహించాడని సహచర కార్యదర్శులు పలువురు తెలిపారు. గత సంవత్సరం నుండి పంచాయతీలకు ఎటువంటి నిధులు రాకపోవడంతో గ్రామంలో జరిగే అభివృద్ధి



పనులకు సొంత డబ్బులు పెట్టడంతో పాటు అవి సరిపోకపోవడంతో అప్పులు చేసి పనులు చేపట్టాడని, ఆ అప్పులను ఎలా తీర్చేదని లోలోన మదన పడుతుండేవాడని పలువురు కార్యదర్శులు తెలిపారు. చంద్రమౌళి కి చెందిన సొంత డబ్బులు ఖర్చు పెట్టడంతో పాటు ఆయనకు రావాలసిన ఏరియర్స్ బిల్లులు ఎస్టీవో లో సంవత్సర కాలం నుంచి పెండింగ్లో ఉండడంతో ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతూ గుండెపోటుతో మృతి చెందడం జరిగిందని కుటుంబ సభ్యులు తెలిపారు. తోటి కార్యదర్శి చంద్రమౌళి గుండెపోటుతో మృతి చెందినట్లు తెలుసుకున్న కార్యదర్శులు హుటాహుటిన ఆయన ఇంటికి చేరుకొని కన్నీటి పర్యంతమయ్యారు. భార్య, పిల్లలు మృతదేహం పై పడి బోరున విలపించారు.

## ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు కావాలని ఏనాడు అడిగిన పాపాన పోలేదు కోనప్ప .. ఎమ్మెల్యే హరీష్ బాబు

**కాగజ్నగర్, మే 27, సూర్య మేజర్ న్యూస్.:**

కాగజ్ నగర్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసం వద్ద బుధవారం తుమ్మిడిహెట్టి గ్రామానికి బహిరంగ చర్చ కోసం బయలుదేరుతున్న క్రమంలో పోలీసు అధికారులు ఎమ్మెల్యేని హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బహిరంగ చర్చకు తాను ఒక్కడినే వెళ్లడానికి సిద్ధమైతే కోనప్ప కాగజ్నగర్ నుంచి జనాలను, కౌటాలలో జనాలను పోగుచేసి శాంతి భద్రత సమస్యగా తయారుచేసి పోలీసులను అడ్డం పెట్టుకుని బహిరంగ చర్చకు రాకుండా మొఖం చాటేశారని విమర్శించారు.ఆడలేక మద్దెల ఓడు అన్న చందంగా తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో సమాధానం చెప్పుకోలేక డ్రామాలు ఆడుతున్నాడని విమర్శించారు.పది సంవత్సరాలు కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును కాళేశ్వరానికి తరలిస్తే ఏనాడూ మాట కూడా మాట్లాడని వ్యక్తి ఇవ్వాళ తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు.తుమ్మిడిహెట్టి ప్రాజెక్టు విషయంలో ప్రధాన ముద్దాయి కోనేరు కోనప్పనే అని విమర్శించారు.తాను ఎమ్మెల్యే అయిన తర్వాతనే ఈ ప్రాజెక్టు విషయమై అసెంబ్లీలో మాట్లాడి ప్రభుత్వం కళ్లు తెరిపించి ప్రాజెక్టు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తే ఓర్వలేని తనంతో విమర్శలు చేస్తున్న కోనప్ప గత పది సంవత్సరాలుగా తూర్పు ఆదిలాబాద్ జిల్లాలోని 5 నియోజకవర్గాలు ఎడారిగా మారుతుంటే తన అక్రమార్జన మీదనే దృష్టి పెట్టారని విమర్శించారు. సిర్పూర్ నియోజకవర్గ ప్రజలు వాస్తవాలు గ్రహించారని తుమ్మిడిహెట్టి విషయంలో ఎవరు ద్రోహం చేశారో ప్రజలకు తెలుసని పాల్వాయి అన్నారు.









## రెండు పడకల ఇండ్లపై అభ్యంతరాలకు ఎమ్మార్వోను సంప్రదించండి- క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దె రాజు

**రామకృష్ణాపూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**

రెండు పడకల ఇండ్లపై ఉన్న అభ్యంతరాలకు మందమర్రి ఎమ్మార్వో ని సంప్రదించాలని క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్ గద్దే రాజు తెలియేశారు. గత నెల మొదటి వారంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారుల జాబితాను కార్యాలయంలో విడుదల చేసామని తెలిపారు. ఈ లబ్ధిదారులపై మున్సిపల్ కార్యాలయంలో 58 దరఖాస్తులు, ఎమ్మార్వో కార్యాలయంలో 18 దరఖాస్తులు, మొత్తం 76 అభ్యంతర దరఖాస్తులు అందాయని వివరించారు కమిషనర్. ఈ దరఖాస్తులపై తగు విచారణ చేపట్టిన అనంతరం 19 నిజమైన లబ్ధిదారులను. గుర్తించినట్లు కమిషనర్ తెలిపారు. తుది జాబితాను సోమవారం రోజున మున్సిపల్ కార్యాలయంలో విడుదల చేస్తామని అన్నారు. ఇంకా ఎవరైనా అభ్యంతరాలు తెలియజేయాలనుకుంటే నేరుగా ఎమ్మార్వో ను సంప్రదించాలని తెలిపారు మున్సిపల్ కమిషనర్.



## ఉమ్మడి అదిలాబాద్ బాక్సింగ్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

**శ్రీరాంపూర్ మే 29 సూర్యా మేజర్ న్యూస్:**

తెలంగాణ రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ సెక్రటరీ మల్లారెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఎల్ బి స్టేడియం ఒలింపిక్ భవన్‌లో 26వ తేదీన జరిగిన ప్రత్యేక సమావేశంలో, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ నూతన పదవుల నియామకం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ బాక్సింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ధనంజయ్ గౌడ్, అధ్యక్షుడిగా జేసీ డా.రాజు ఆరుమూళ్ళ ని ప్రధాన కార్యదర్శిగా కొట్టె దేవేందర్ ని నియమిస్తూ అధికారిక నియామక పత్రాలు అందజేశారు. వీరు 2025 నుండి 2029 వరకు, నాలుగు సంవత్సరాల కాలానికి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ బాధ్యతలను నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన జేసీ డా రాజు ఆరుమూళ్ళ, కొట్టె దేవేందర్ మాట్లాడుతూ.. “ఆదిలాబాద్ జిల్లాలో బాక్సింగ్ అభివృద్ధికి అంకిత భావంతో కృషి చేస్తామని అదేవిధంగా మమ్మల్ని ఈ స్థానానికి ఎంపిక చేసిన రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము” అని పేర్కొన్నారు.యింకా యీ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ. ప్రతాప్ రెడ్డి, ట్రెజరర్ కె. కృష్ణ తదితరులు సభ్యులు పాల్గొన్నారు.

## నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి కల్పించడమే రాజీవ్ యువ వికాసం పథకం లక్ష్యం

**-రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**

**నిర్మల్ మే 28, సూర్య మేజర్ న్యూస్.**

రాజీవ్ యువ వికాసం పథకం ద్వార నిరుద్యోగ యువతకు పుష్కలమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. బుధవారం సాయంత్రం హైదరాబాదు నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, మంత్రి పొన్నం ప్రభాకర్, సాంఘిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శ్రీధర్, బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ శ్రీధర్ లతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ, జూన్ 2 వ తేదీ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా రాజీవ్ యువ వికాసం పథకం లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తామని అన్నారు. ఈ పథకం అమలు ద్వారా రాష్ట్రంలోని నిరుద్యోగులందరూ స్వశక్తితో ఎదుగుతారని తెలిపారు. ఈ పథకం ద్వారా బడుగు బలహీన వర్గాల వారికి ఎంతగానో లాభం చేకూరుతుందని అన్నారు. సుదీర్ఘ కసరత్తు తర్వాత ఈ పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు. మొక్కుబడిగా పథకాన్ని అమలు చేయడమే కాకుండా, రానున్న రోజుల్లో లబ్ధిదారుల ఎదుగుదలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తారని అన్నారు. దాదాపు 5 లక్షల మంది యువతకు లబ్ధి చేకూరేలా 8 వేల కోట్ల రూపాయలను ఈ పథకానికి వెచ్చించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ పథకం ద్వారా లబ్ధి పొంది వ్యాపారాలు చేస్తున్న వారికి ఇబ్బందులు కలిగితే అధికారులు చొరవ తీసుకొని వారి ఇబ్బందులను తొలగించాలని అన్నారు.







ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేసేందుకు తగు చర్యలు చేపట్టాలని అన్నారు. లబ్ధిదారుల గుర్తింపుకు సంబంధించిన వివరాలను ఆయా శాఖల అధికారులను అడిగి తెలుసుకున్నారు. లబ్ధిదారుల గుర్తింపు ప్రక్రియ పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, ఆర్డీఓలు రత్న కళ్యాణి, కోమల్ రెడ్డి, జెడ్పి సీఈవో గోవింద్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శంకర్, మైనార్టీ సంక్షేమ అధికారి మోహన్ సింగ్, ఎల్డిఎం రామ్ గోపాల్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుండె పోటుతో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ రాజనర్సు మృతి

**బెల్లంపల్లి, మే 28, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి పట్టణంలోని టేకులబస్తి పాత 4వ వార్డు మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆరెపల్లి రాజనర్సు(65) మంగళ వారం రాత్రి గుండె పోటుతో మృతి చెందారు. టీడీపీ లో చాలా కాలం పాటు పనిచేసిన రాజనర్సు వార్డు అభివృద్ధికి ఎంతో కృషి చేసి ప్రజల్లో చెరగని ముద్రవేసుకున్నారు. ఆయన చితికి అతని తల్లి ఆరెపల్లి లక్ష్మి నిప్పింపట్టారు. బుదవారం బెల్లంపల్లి పట్టణంలోని కొత్త బస్టాండ్ కాలని స్మశాన వాటికలో అంత్యక్రియల్లో మాజీ ఎమ్మెల్యే అమురాజుల శ్రీదేవి, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మత్తమారి సూరిబాబు, అము రాజుల రాజేశ్వర్, వరంగల్ జిల్లా మడికొండ సర్కిల్ ఇన్స్ పెక్టర్ పులియాల కిషన్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ యాదండ్ల భాస్కర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కన్నూరి వెంకటేశ్వర్లు, దెబ్బేటి రమేష్,పెద్ద సంఖ్యలో పట్టణ పురప్రముఖులు పాల్గొనారు.

## సిర్పూర్ (టి) తహసిల్దార్ ఏండీ రహీముద్దీన్

**సిర్పూర్ (టి) మే 28 సూర్య మేజర్ న్యూస్ :** సిర్పూర్ (టి) తహశీల్దార్ గా ఎండి రహీముద్దీన్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో తాడ్వాయి మండల తాసిల్దార్గా విధులు నిర్వహించిన రహీముద్దీన్ , సిర్పూర్ టి మండల నూతన తహశీల్దార్ గా బాధ్యతలు చేపట్టినారు. ఇంతకు ముందు తాసిల్దారిగా విధులు నిర్వహించిన శ్రీనివాస్ తీర్యానీ మండల తాసిల్దార్ గా బదిలీ కాగా, కార్యాలయ సిబ్బంది నూతన తాసిల్దార్ తో పాటు బదిలీపై వెళ్తున్న శ్రీనివాస్ లనుశాలువాలతో సన్మానించారు.. ఫోటో రైట్ అప్ తాసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన ఎండి రైముద్దీన్.

## ఆకాల వర్షంతో అప్రమత్తంగా ఉండాలి .. తాసిల్దార్ రహీముద్దీన్

**సిర్పూర్ (టి) మే 28, సూర్య మేజర్ న్యూస్:** అకాల వర్షంతో అప్రమత్తంగా ఉండాలని నూతనంగా బాధ్యతలు చేపట్టిన తాసిల్దార్ ఎండి రహీముద్దీన్ అన్నారు. మండలంలోని వరి కొనుగోలు కేంద్రాన్ని తనిఖీ చేశారు రైతులందరూ అకాల వర్షానికి వరి ధాన్యం తడవకుండా చూడాలని సూచించారు ముందుగానే మీ దగ్గర ఉన్నటువంటి టార్పారిండ్లు మరియు సెంటర్లో ఉన్నటువంటి వాటితో వరి తడవకుండా కప్పి పెట్టాలని రైతులందరికీ సూచించారు కొనుగోలు కేంద్రంలో ఉన్నటువంటి వరి ని కూడా మ్యాచర్ వచ్చిన వరి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్ కు పంపాలని సూచించారు రైస్ మిల్ కు పంపించిన రైతుల యొక్క డీటెయిల్స్ ఆన్లైన్లో నమోదు చేసి 48 గంటలలో డబ్బులు వచ్చేదివిదంగా చేయాలని ఆదేశించినారు.

## రాష్ట్రస్థాయి శిక్షణలో జిల్లా తపస్ నేతలు

**భైంసా రూరల్,మే 28,సూర్య మేజర్ న్యూస్**

నిర్మల్ జిల్లాకు చెందిన తెలంగాణ ప్రాంత ఉపా ధ్యాయ సంఘం (తపస్) సభ్యులు హైదరాబాద్ లోని శ్రీ నీలకంఠ విద్యాపీఠంలో ఈనెల 27,28 తేదీల్లో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి అభ్యాస వర్గలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా తపస్ గౌరవ అధ్యక్షులు జి.రాజేశ్వర్ మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుడి పాత్ర, విద్య ఆధారంగా జాతి నిర్మాణం,దేశభక్తి, నూతన జాతీయ విద్యావిధానం వంటి అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ అందించారని తెలిపారు.ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా అధ్యక్షులు టి.నవీన్ కుమార్,విఠల్ రెడ్డి,దత్తురాంపటేల్,కృష్ణవేణి,ఆర్.రాజేశ్వర్,రవీందర్,తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేసిన ఆర్కే- 4 గడ్డ నివాసులు

**రామకృష్ణాపూర్, మే 28, సూర్య మేజర్ న్యూస్.**

దశాబ్దాల కాలంగా ఆర్కే -4 గడ్డలోని ప్రజలకు కార్మికులకు మంచినీటి సౌకర్యాన్ని అందిస్తుంది సింగరేణి సంస్థ, గత కొద్ది రోజులుగా పైపులైన్లలో మురుగునీరు వస్తుందని ప్రజలు, మాజీ



జెడ్పిటిసి యాకుబలి ఆధ్వర్యంలో సింగరేణి సంస్థ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది, వెంటనే స్పందించిన సివిల్ అధికారి డివై ఎస్ఈ శ్రీధర్ ఆదేశానుసారం కార్యాలయం సిబ్బంది వెళ్లి పరిశీలించగా పాత పైపులకు రంధ్రాలు పడి డ్రైనేజీ నీళ్లు కలుస్తున్నట్టుగా కనుగొని వాటిని వెంటనేతొలగించి కొత్త పైపులు అమర్చడం జరిగింది, ఇందుకుగాను ఆర్కే -4 గడ్డ ప్రజలు, కార్మికులు సింగరేణి యాజమాన్యానికి తమ కృతజ్ఞతలు తెలియజేశారు.

### గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి భూమి విరాళం

**సారంగాపూర్,ఏప్రిల్ 29,సూర్య మేజర్ న్యూస్**

మండలంలోని అడెల్లి గ్రామపంచాయతీ భవన నిర్మాణం కొరకు అడెల్లి గ్రామానికి చెందిన తాండ్రా రాజేశ్వర్, లక్ష్మవ్వ లు తమ సొంత భూమిని విరాళంగా అందజేశారు.ఈ సందర్భంగా మండల పంచాయతీ అధికారి అజిజ్ ఖాన్ మాట్లాడుతూ గ్రామ ప్రజల సౌలభ్యం కొరకు నిర్మించనున్న పంచాయతీ భవనం కొరకు భూమిని విరాళంగా అందించడం అభినందనీయమని, కొనియాడారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అధికారులు భూమిని విరాళంగా అందజేసిన ఇరువురిని శాలువాతో సత్కరించి సన్మానించారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అజిజ్ ఖాన్, గ్రామపంచాయతీ కార్యదర్శి రజిత, డిప్యూటీ తాహసిల్దార్ రవీందర్, అడెల్లి పోచమ్మ ఆలయ చైర్మన్ సింగం భోజ గౌడ్,వీడీసీ అధ్యక్షుడు శేఖర్ గౌడ్, దండు సాయన్న,రాము,లక్ష్మీనారాయణ గౌడ్, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.

## దేశ సేవలో యువత ముందు ఉండాలి - ఆర్మీ జవాన్ కి సన్మానం చేసిన తహసిల్దార్.

**దస్తూరాబాద్,మే 28 సూర్య మేజర్ న్యూస్:** జమ్మూకాశ్మీర్ లో ఇండియన్ ఆర్మీలో విధులు నిర్వహిస్తున్న దేవునిగూడెం గ్రామానికి చెందిన అల్లాటి రాజేష్ ని బుధవారం దస్తూరాబాద్ తహసీల్దార్ బత్తుల విశ్వంబర్ శాలువాతో ఘనంగా సన్మానం చేసి ఆయనను అభినందించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ దేశ సేవ లో యువత ముందు ఉండాలని అన్నారు. ఆర్మీలో చేరి దేశ సేవ చేయడం గొప్ప వరంగా భావించాలని అన్నారు ఇందులో సీనియర్ అసిస్టెంట్ సంతోష్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు ఆర్థిక, రచన, తదితరులు ఉన్నారు.

